మనం
కృష్ణా / గుంటూరు
ఎన్‌టీఆర్ - బాపట్ల - పల్నాడు
శుక్రవారం | 11 | జూలై | 2025 | పేజీలు : 5

శాకాంబరి దేవి అలంకారంలో

## వాసవి కన్యకా పరమేశ్వరి



నందిగామ టౌన్, జూలై 10(మనం న్యూస్) : నందిగామ శ్రీపురంలో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి మందిరంలో గురు పౌర్ణమి సందర్భంగా పంచామృత అభిషేకము, శాఖంబరి అలంకారము, లలిత సహస్రనామ పారాయణములు వైభవంగా జరిగాయి. అనంతరం మంత్రపుష్పం దివ్య హారతులతో నీరాజనం జరిగినది. అర్చకులు పండా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు

వివరాలు మెయిన్ లో



# ప్రపంచ ఆర్థిక శక్తి కేంద్రంగా భారత్ మారుతుంది

- రైతుల ఆదాయాన్ని పెంచడంలో ఉద్యానవన రంగం కీలక పాత్ర
- వ్యవసాయ ఉత్పత్తిలో సాధించిన అద్భుతమైన విజయాలు
- డాక్టర్ వైఎస్సార్ హార్టీకల్చరల్ యూనివర్శిటీ 6వ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్

వివరాలు మెయిన్‌లో...







-విజయవాడ పశ్చిమ, మనం న్యూస్

దుర్గ గుడిలో వేదపండితులకు

## ఘన సన్మానం

ప్రభుత్వ తపనంతా

వివరాలు మెయిన్ లో

## మీ బంగారు భవిత కోసమే

- ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలు
- సద్వినియోగం చేసుకోండి
- మెగా పీటీఎం 2.0 కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్. జి.లక్ష్మీశ



-కొండపల్లి, మనం న్యూస్

# గురు పూర్ణిమ సందర్భంగా సాయినాధుని సేవలో విక్కుర్తి



**నాగాయలంక, జులై 10 (మనం న్యూస్) :** గురు పూర్ణిమ సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాసరావు పలు ఆలయాలలో సాయి నాధుని సేవలో తరించారు. నాగాయలంక మండల పరిధిలోని కమ్మనమోల, అవనిగడ్డ గ్రామ పరిధిలోని సాయి బాబా ఆలయాలలో సాయి నాధుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయిబాబా ఆశీస్సులు సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆయనతో పాటుగా విక్కుర్తి రాంబాబు, బర్మా శ్రీనివాసరావు, రేపల్లె ముసలయ్య, బర్మా బుజ్జి, బొప్పన హరికిరణ్ తదితరులు ఉన్నారు

# విద్యార్థుల్లోని అజ్ఞానాన్ని తొలగించేది విద్యే


- సర్పంచ్ రవిప్రసాద్



**ఘంటసాల, జులై 10 (మనం న్యూస్) :** విద్యార్థులలో అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని నింపేది విద్యే అని శ్రీకాకుళం గ్రామ సర్పంచ్ ముప్పనేని రవి ప్రసాద్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మెగా పేరెంట్స్ డే కార్యక్రమానికి శ్రీకాకుళం జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రవిప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల చదువు కోసం తల్లికి వందనం కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. ప్రతి తల్లి ఖాతాలో 13000 నగదు జమ చేస్తుందని తెలిపారు. హెచ్.ఎం సురేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగురావుపాలెం గ్రామ సర్పంచ్ రాచూరి ప్రసాద్ బాబు, జనసేన పార్టీ మండల నాయకులు సుగ్గన పవన్ కుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాలలకు దాతల సహాయం ముదావహం

- భావదేవరపల్లి స్కూలుకు రూ.లక్ష వ్యయంతో కంప్యూటర్, ప్రింటర్ బహుకరణ



**నాగాయలంక, జులై 10 (మనం న్యూస్) :** పాఠశాలలకు దాతల సహాయం ముదావహం అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం నాగాయలంక మండలం భావదేవరపల్లి ఎంపీపీ మోడల్ ప్రైమరీ స్కూలులో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన అటవీ శాఖ ఉద్యోగి, పూర్వ విద్యార్థి భోగాది వెంకట అప్పారావు శత జయంతి సందర్భంగా వారి కుమార్తె అమర్లపూడి ఝాన్సీరాణి, మనుమడు జాకబ్ వంశీధర్ పాఠశాలకు రూ.లక్ష వ్యయంతో కంప్యూటర్, ప్రింటర్, టేబుల్ బహుకరించారు. వీటిని దాతలు ఎమ్మెల్యే చేతులమీదుగా పాఠశాలకు అందచేశారు. అనంతరం టీచర్స్ పేరెంట్స్ మీటింగులో ఎమ్మెల్యే ప్రసంగించారు. దివిసీమ ఉప్పెన సమయంలో భోగాది వెంకట అప్పారావు సేవలు స్మరించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మండలి ఉదయ భాస్కర్, ఎంపీడీఓ జీ.సుధా ప్రవీణ్, ఎంఈఓ టీవీఎం రాందాస్, ఎస్ఎంసీ చైర్మన్ రామలక్ష్మి, హెచ్ఎం రవిచంద్ర, కూటమి నాయకులు, పేరెంట్స్ పాల్గొన్నారు.

# గురుపౌర్ణమి సందర్బంగా సీనియర్ న్యాయవాదులకు సన్మానం

**జగ్గయ్యపేట జులై 10 మనం న్యూస్:** గురు పౌర్ణమి పురస్కరించుకొని సీనియర్ న్యాయవాదులను ఘనంగా సత్కరించారు. ఆషాడ శుద్ధ పౌర్ణమి గురు పూజోత్సవం పురస్కరించుకొని జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన సన్మాన కార్యక్రమంలో గౌ'న్యాయమూర్తి ఎ.హిమబిందు ను ఆత్మీయ సత్కారం నిర్వహించారు., అనంతరం సీనియర్ న్యాయవాదులు సామినేని వెంకటేశ్వరావు, బద్దుల వెంకట రామయ్య, ఈ వి జగన్నాధరావు లను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ సీనియర్ న్యాయవాదుల సేవలను కొనియాడారు.



# సెయింట్ ఆన్స్ స్కూల్ లో ఘనంగా మెగా టీచర్స్ అండ్ పేరెంట్స్ డే వేడుకలు




**అవనిగడ్డ, జులై 10 (మనం న్యూస్) :** అవనిగడ్డ సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో మెగా టీచర్స్ అండ్ పేరెంట్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు హాజరవ్వగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్ కరుణానిధి, ఎంఏఎంఎస్ డబ్ల్యూ, స్కూల్ కరస్పాండెంట్ మౌళి థామస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఇరువురు పిల్లల జీవితంలో కీలక పాత్ర పోషించాలని, పిల్లల సమగ్ర అభివృద్ధికి, విద్యలో విజయం సాధించడానికి వారిద్దరి మధ్య సమర్థవంతమైన పాత్ర అవసరమన్నారు.ఇందులో తల్లిదండ్రుల పాత్ర మొదటిదని, గురువులుగా పిల్లలకు వారి ఇంటి వద్ద ప్రాథమిక జీవన నైపుణ్యాలను నైతిక విలువలను మంచి అలవాట్లను నేర్పించాలని తెలిపారు.పిల్లలు వారి భావోద్వేగలను వారి అభివృద్ధి సామాజిక శ్రేయస్సుకు బలమైన పునాదిగా అందించాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు తరచూ పాఠశాలలో పిల్లల ప్రగతిని పర్యవేక్షించడం, ఉపాధ్యాయులతో క్రమం తప్పకుండా మాట్లాడటం, ఇంటి వద్ద చదువుకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడం ప్రధాన బాధ్యత అన్నారు. ఉపాధ్యాయులు పిల్లలకు విద్యా బోధనలో వారి సామర్థ్యాలను అంచనా వేస్తారని, అందుకు తగిన మార్గదర్శకులుగా పిల్లల వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడంలో వారిలోని నైపుణ్యాలను వెలికితీయడంలో ఉపాధ్యాయులే కీలక పాత్ర పోషిస్తారన్నారు. పిల్లలు ఎదుర్కొనే అభ్యసన ప్రవర్తనా సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించడానికి తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సహకారం నిరంతరం పిల్లలు ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించడానికి వారి బలాబలాల గురించి ఎల్లప్పుడూ మాట్లాడుకోవడం అవసరం అన్నారు. పిల్లల ప్రవర్తన లేదా అభ్యసనలో సమస్యలు వచ్చినప్పుడు ఇద్దరూ కలిసి చర్చించి సరైన పరిష్కారాలను కనుగొనాలన్నారు. తల్లిదండ్రులు పిల్లల హోంవర్క్, స్టడీ హాబిట్స్ విషయంలో సరైన మార్గనిర్దేశం చేయ్యాలని, పాఠశాల కార్యకలాపాలలో క్రమంగా పాల్గొనడం ద్వారా తమ ఈ సహకారం పిల్లలు పాఠశాలలో విద్యను విజయవంతంగా పూర్తి చేయడమే కాకుండా జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి సహాయపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ లూర్ధుమేరీ, వైస్ ప్రిన్సిపాల్ మౌని మార్ట్యూ, స్కూల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పేరెంట్స్ పాల్గొన్నారు.

# చంద్రబాబు ఆధ్వర్యం, లోకేష్ నేతృత్వంలో విద్యారంగానికి స్వర్ణ యుగం

- జగ్గయ్యపేటలో పలుమెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్ ల లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్




**జగ్గయ్యపేట జులై 10 మనం న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో రాష్ట్రంలో విద్య రంగానికి స్వర్ణ యుగం ప్రారంభమైందని శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ అన్నారు.మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ ల సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ జగ్గయ్యపేట ,వత్సవాయి ,పెనుగంచిప్రోలు మండలాలలో పలు పాఠశాలల్లో జరిగిన మెగా పేరెంట్ టీచర్స్ మీటిం గ్ ల లో పాల్గొన్నారు. జగ్గయ్యపేట పట్టణంలో జివిజే జెడ్ పి హెచ్ ఎస్ బాయ్స్ హై స్కూల్లో జరిగిన పేరెంట్స్- టీచర్స్ మీటింగ్ లో ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంలో ముందుగా 46.5 లక్షల రూపాయలతో గ్రౌండ్ డెవలప్మెంట్ మరియు లైబ్రరీ, కంప్యూటర్లను ఎమ్మెల్యే రాజగోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో విద్యారంగానికి స్వర్ణయుగం మొదలైందని స్పష్టంగా చెప్పగలను అన్నారు. చదువు మన బిడ్డల భవిష్యత్తును వెలుగుపరచే దీపంలా మారాలనే లక్ష్యంతో చంద్రబాబు గారు తీసుకుంటున్న స్వర్ణాంధ్ర విజన్ 2047 పథకం ఎంతో దిశానిర్దేశకంగా ఉంది. ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చిత్తశుద్ధి, ప్రతిభ, యువతపై ఉన్న నమ్మకం రాష్ట్రం మొత్తం గర్వపడే విధంగా పనిచేస్తున్నాయి. ఆయన ప్రోత్సాహంతో పాఠశాలలకు ఆధునిక సదుపాయాలు, డిజిటల్ తరగతులు, మోడల్ ల్యాబ్లు, ఇంటర్నేషనల్ స్టాండర్డ్ వసతులు అందుతున్నాయి అని తెలిపారు.నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి - నారా లోకేష్ యువశక్తి కలిసినప్పుడు విద్యారంగం ఎంతటి విప్లవాత్మక మార్పులు సాధిస్తుందో మనం ఇప్పుడు చూస్తున్నాం అని ఎమ్మెల్యే రాజగోపాల్అన్నారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో అమ్మఒడి ఇంటిలో ఎంతమంది ఉన్నా ఒకరికి మాత్రమే పడేదని కూటమీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇంటిలో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం పడుతుందని తెలియజేశారు.అనంతరం తల్లిదండ్రులను ఉద్దేశించి ఆయన పిలుపు ఇచ్చారు. మన పిల్లల భవిష్యత్తు బంగారం కావాలంటే చదువులో ఇన్వెస్ట్ చేయాలి. ప్రభుత్వ పాఠశాలలను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్ళే ప్రయత్నంలో ప్రతి ఒక్కరిని భాగస్వాములుగా చేయాలన్నది సీఎం చంద్రబాబు గారి సంకల్పం. ఈ దిశగా ప్రతి తల్లి, తండ్రి ముందడుగు వేయాలి.పట్టణంలోని వాగ్దేవి కళాశాలలో ఏర్పాటుచేసిన పేరెంట్స్ టీచర్ మీటింగులో ఎమ్మెల్యే రాజగోపాల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని జె ఆర్ సి, విశ్వభారతి, అమ్మని కళాశాలలో జరిగిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్లలో ఎమ్మెల్యే రాజగోపాల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నియోజకవర్గంలోని వత్సవాయి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే రాజగోపాల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పెనుగంచిప్రోలు మండల కేంద్రంలో జరిగిన టీచర్స్ పేరెంట్స్ మీటింగులు ఎమ్మెల్యే రాజగోపాల్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వాలీబాల్ కబడ్డీ కోర్టులను ఎమ్మెల్యే రాజగోపాల్ ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పాఠశాల ప్రాంగణంలో మొక్కలను నాటారు.

# అజ్ఞానమనే చీకటిని తొలగించే శక్తే గురువు



**జగ్గయ్యపేట జులై 10 మనం న్యూస్:** అజ్ఞానమనే చీకటిని తొలగించే శక్తే గురువు అని గురువు అనుగ్రహం లేనిదే ఏది సాధ్యం కాదని బ్రహ్మశ్రీ చిట్టా లక్ష్మీనరసింహ శాస్త్రి అను గ్రహ భాషణ చేశారు.జగ్గయ్యపేట పట్టణంలో గురు పౌర్ణమి సందర్భంగా గురుదేవులు చిట్టా లక్ష్మీనరసింహ శాస్త్రి బ్రాహ్మణ బజార్లోని తన నివాసంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్టా లక్ష్మీనరసింహ శాస్త్రి అనుగ్రహ ఘర్షణ చేస్తూ అజ్ఞానమనే చీకటిని తొలిగించే శక్తే గురువు. నాలుగు వేదాలు, ఉపనిషత్తులు, అష్టాదశ పురాణాలు, బ్రహ్మ సూత్రాలు, మహాభారతం, భాగవతం.. మానవాళికి అందించిన మహోన్నతుడు జ్ఞాన బ్రహ్మ వ్యాస మహాముని జన్మదినమే గురు పూర్ణిమ గా పూజిస్తామన్నారు. గురువు అనుగ్రహం లేనిదే ఇహలోకంలోనైనా పరలోకంలోనైనా సుఖం పొందడం దుర్లభం అని శాస్త్రం బోధిస్తోంది. సనాతన వైదిక ధర్మానికి ఇది ఒక మహాపర్వదినం. ప్రకృతి ధర్మానుసారం జరిగే చాతుర్మాస దీక్షలో యతులు, పీఠాధిపతులు ఎక్కడకీ వెళ్లకుండా ఒకేచోట ఉండి జ్ఞానబోధన చేస్తుంటారు. ఈ దీక్ష సమయంలో వచ్చే మొదటి పౌర్ణమి గురు పౌర్ణమి. ఈ రోజు తమకు సమీపంగా నివసిస్తున్న తపస్సంపన్నులను దర్శించుకొని పూజించి జ్ఞానాన్ని సాధించే ఆచారానికి గురుపౌర్ణమి భూమికగా నిలుస్తుందిని లక్ష్మీ నరసింహ శాస్త్రి అనుగ్రహభాషణం చేశారు. గురు పౌర్ణమి సందర్భంగా గురువర్యుల అనుగ్రహం కోసం విచ్చేసిన వారికి తీర్థప్రసాదాలు వితరణ చేసి భక్తులకు ఆశీర్వచనం చేశారు.

# పేరెంట్ టీచర్ మీటింగ్ తో పాఠశాల, విద్యార్థి పురోభివృద్ధికి సువర్ణ అవకాశం


- మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర



**జగ్గయ్యపేట జూలై 10 మనం న్యూస్ :** పేరెంట్ టీచర్ మీటింగ్ తో పాఠశాల అభివృద్ధికి అలానే విద్యార్థి ఉన్నతికి సువర్ణ అవకాశమని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని స్థానిక బాలికల ఉన్నత పాఠశాల నందు మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 లో భాగంగా మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ కేవలం కొన్ని ప్రైవేట్ స్కూల్స్ లో మాత్రమే చూసే పేరెంట్ టీచర్ మీటింగ్ ఈరోజు రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో అవలంబించేలా ప్రభుత్వం చర్యలు తీసుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని, ఇలాంటి పేరెంట్ టీచర్ మీటింగ్ లు పిల్లల చదువులకు, వాళ్ల నడవడికకు, ఒక అద్భుతమైన అవకాశం అని చైర్మన్ తెలియజేశారు. దాదాపు ప్రతి పిల్లవాడు పాఠశాలలోనే ఎక్కువ సమయం గడుపుతాడని పిల్లల నడవడిక, బిహేవియర్, వారి తల్లిదండ్రుల కన్నా టీచర్స్ కే ఎక్కువ తెలుస్తుందని, ఇలాంటి మీటింగ్ ల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, వారి ఆరోగ్యం, వారి చదువులు తదుపరి అంశాలపై పేరెంట్స్ టీచర్స్ సమన్వయంతో ముందుకెళ్లే అవకాశం ఉందని ఈ అవకాశాన్ని వినియోగించుకుంటున్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలియజేశారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడుతూ మన దేశం ఎప్పటినుంచో అభివృద్ధి చెందుతున్న దేశం గానే ఉందని మా తాతల కాలం నుంచి కూడా ఈ విధంగానే అభివృద్ధి చెందుతుంది,అభివృద్ధి చెందుతుంది అనే విధంగానే మనం చదువుకుంటున్నామని మనమందరం కలిసి నా దేశం అభివృద్ధి చెందింది అని గర్వంగా చెప్పుకునే రోజు చాలా త్వరలోనే రాబోతుందని, ఆ రోజు రావాలంటే మీరందరూ ఉన్నత చదువులు చదువుకొని మన తల్లిదండ్రులకి, గురువులకు మన దేశానికి మంచి పేరు తీసుకొచ్చేలా క్రమశిక్షణతో మెదగాలని ఉద్యోగాలు సాధించడానికి తిరిగే రోజుల నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి మీరు ఎదగాలని దానికై ఇలాంటి ప్రోగ్రామ్స్ ఉపయోగపడతాయని వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రముఖులు నీలిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో పూర్వ సంవత్సరం పాఠశాల నందు అత్యధిక మార్కులు సాధించిన పలువురు బాలికలకు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర చేతుల మీదుగా అవార్డులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార రాజా మాట్లాడుతూ, పిల్లలు బాగా చదువుకొని మీ తల్లిదండ్రులకు తద్వారా సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నట్లు, ఇక్కడికి రావడం చాలా సంతోషంగా ఉందని ఇప్పుడే ప్రిన్సిపల్ ద్వారా ఇంటర్మీడియట్ బాలికలు యూనిఫాం లేక ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారని, వారికి నా సొంత నిధులతో రెండు, మూడు రోజుల్లో వారందరికీ రెండు జతల యూనిఫాం అందజేస్తానని,ఇది మాత్రమే కాకుండా ఈ పాఠశాలలో ఏ విధమైన అవసరం వచ్చిన తక్షణ సాయం అందించేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గొట్టి నాగరాజు , పెరం సైదేశ్వర రావు , నేతలు నోముల రఘు ,దువ్వల రామకృష్ణ పూసాల పుల్లారావు , పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్, తదితరులు పాల్గొన్నారు.

# విలువలు పెంచేందుకే పేరెంట్స్ టీచర్స్ మీటింగ్

- అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్
- అవనిగడ్డ జడ్పీ హైస్కూల్లో తల్లులకు విద్యార్థుల పాద పూజ
- ప్రభుత్వ హైస్కూల్లో మొక్కలు పంచిన ఎమ్మెల్యే




**అవనిగడ్డ, జులై 10 (మనం న్యూస్) :** సమాజంలో విలువలు పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం పీటీఎం కార్యక్రమం చేపట్టినట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. గురువారం స్థానిక జడ్పీ హైస్కూల్, ప్రభుత్వ హైస్కూల్, 7వ వార్డ్ ఎంపీపీ స్కూల్, ప్రభుత్వ ఇంటర్ కళాశాలల్లో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమాలు జరిగాయి. ఆయా కార్యక్రమాలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో మృగ్యమవుతున్న విలువల పరిరక్షణకు విద్యార్థి దశలో తల్లిదండ్రుల పట్ల గౌరవం, సమాజం పట్ల బాధ్యత పెంచేందుకు ఈ కార్యక్రమం ఉపకరిస్తుందన్నారు. అవనిగడ్డ హైస్కూలులో చదువుకున్న ఎంతోమంది గొప్ప స్థాయికి చేరుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీ హైస్కూల్లో విద్యార్థులు తమ తల్లులకు పాద పూజ చేశారు. ప్రభుత్వ హైస్కూల్లో విద్యార్థులకు మొక్కలు, గ్రీన్ పాస్ పోర్టులు బహూకరించారు. అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఆయా కార్యక్రమాల్లో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతిదేవి, డీఎస్పీ టీ.విద్యశ్రీ, సర్పంచ్ గౌరుముచ్చు ఉమా, ఎంపీటీసీ అవనిగడ్డ స్వర్ణకుమారి, మండల కో-ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ బాషా, సీనియర్ నాయకులు మత్తి శ్రీనివాసరావు, దాత అన్నపరెడ్డి వెంకటస్వామి, ఎంఈఓలు శివశంకరరావు, అన్నపరెడ్డి పిచ్చియ్య, ప్రిన్సిపాల్ సీహెచ్.దొరబాబు, ప్రధానోపాధ్యాయులు కందుల సుజాత, ఎం.నాగమల్లేశ్వరరావు, బీ.పరమేశ్వరరావు, అభివృద్ధి కమిటీ సభ్యులు నక్కా విజయ్ బాబు, నారేపాలెం శంకరరావు, ఎస్ఎంసీ చైర్మన్లు, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ పద్మావతి అమ్మవారికి సహస్రనామార్చన

**మైలవరం జులై 10 మనం న్యూస్ :** స్థానిక ద్వారకా తిరుమలకు దత్తత ఆలయము అయిన మైలవరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయము నందు శ్రావణ మాసము సంధర్భముగా శ్రీ పద్మావతి అమ్మవారికి ప్రతి రోజు సాయంత్రము సహస్రనామార్చన జరుగును, కావున భక్తులు ఈ కార్యక్రమము నందు పాల్గోని తీర్ధ ప్రసాధములు స్వీకరించగలరు అని కోరడమైనది శ్రావణ మాసము సంధర్భముగా నెల రోజులు పూజ చేయుంచుకోదలచిన వారు ముందుగా ఆఫీసు నందు సంప్రదించి 500/- చెల్లించి తగు రశీదు పొంది గోత్రనామములు నమొదు చేయుంచు కోగలరు.



# వైభవంగా సాయి పల్లకి ఊరేగింపు



**మైలవరం జులై 10 మనం న్యూస్:** స్థానిక శిరిడి సాయి సేవాదళ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సాయి పల్లకి ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సాయి భక్తులు పాల్గొని పురవీధుల్లో కనక తప్పట్లతో, కోలాటాల నడుమ సాయి పల్లకి ఊరేగింపు చేశారు. ప్రధాన కూడలిలలో కోలాట ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పట్టణమంతా సాయి నామస్మరణతో మార్మోగింది.

# తల్లిదండ్రులకు విద్యార్థులు పాదాభివందనాలు

- మరచిపోలేని మధురానుభూతి



**హనుమాన్ జంక్షన్, జూలై 10(మనంన్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మేఘా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలు అత్యంత ఆనందంగా బాపులపాడు మండలం లో పలు పాఠశాల ల్లో కాలేజీల్లో జరిగాయి.పెరికీడు సౌత్ మండల పరిషత్ స్కూల్ లో హెచ్ ఎం జి.లీల సుగుణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ గ్లోబల్ ప్రెసిడెంట్ తాడి రంగారావు, వైస్ ప్రెసిడెంట్ మజ్జి దీవెన కుమార్, ఆదర్శ రైతు తాడి నాగేశ్వరరావు, మాజీ సైనికులు దుప్పల రంగారావు, జనసేన వీర మహిళ బండారు ప్రసన్న ,అంగన్వాడి టీచర్ గొట్టాపు రజినీ, టీచర్ నవరంజని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. తల్లిదండ్రులకు విద్యార్థులు పాదపూజ చేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కాగా కానుమోలు, బాపులపాడు, అప్పనవీడు జిల్లా పరిషత్ హైస్కూల్లో , హనుమాన్ జంక్షన్ జె ఎం జె మహిళా కాలేజి లో మేఘా పేరెంట్స్ సమావేశాలు అత్యంత ఆనందంగా నిర్వహించారు. ఈకార్యక్రమాల్లో స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మేఘా పేరెంట్స్ సమావేశాలు అత్యంత ఆనందంగా పండుగ వాతావరణంలో అరుగుతుందన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ వెలుగుల సురేష్, జన సేన సమన్వయ కర్త చలమలశెట్టి రమేష్ బాబు ,మాజీ జెడ్ పి టి సి సుంకర సుభాష్ చంద్రబోస్, మాజీ సర్పంచ్ కడగల శ్రీనివాస్ , బాపులపాడు హెచ్ ఎం శ్రీనివాస్, కానుమోలు హెచ్ ఎం పద్మజ, అప్పనవీడు హెచ్ ఎం పుష్పవతి , జె ఎం జె ప్రిన్సిపాల్ మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గగుడిలో వేదపండితులకు ఘన సన్మానం

మొదటి పేజీ తరువాయి

**విజయవాడ పశ్చిమ, జూలై 10 (మనం న్యూస్):** గురు పౌర్ణమి, లేదా వ్యాస పౌర్ణమి, గురువులను, ఉపాధ్యాయులను గౌరవించే పండుగ అని దుర్గ గుడి ఇఒ కె.శీనా నాయక్ అన్నారు. ఇది ఆషాఢ మాసంలో పౌర్ణమి రోజున జరుపుకుంటారని అన్నారు. గురువారం నాడు గుర ువుల ఆశీస్సులు తీసుకోవడం ఆనవాయితీ అని తెలిపారు. గురు పౌర్ణమి గురువుల యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేస్తుందన్నారు. వారు వ ునకు జ్ఞానం, మార్గదర్శకత్వం అంగురువులు మన జీవితాల్లో వెలుగులు నింపే దివ్యశక్తులని అన్నారు. వారు మనకు జ్ఞానాన్ని, వివేకాన్ని, నైతిక విలువలను నేర్పిస్తారని అన్నారు. వారి మార్గదర్శకత్వంలో మనం జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటామన్నారు. కాబట్టి, ప్రతి ఒక్కరూ తమ గురువులను గౌరవించి, వారి ఆశీస్సులను పొందాలన్నారు. అందులో బాగగా గురువారం నాడు గురుపౌర్ణమిని పురస్కరించుకుని దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానములో కార్యనిర్వహణాదికారి వారి ఆదేశాల మేరకు 1. తంగిరాల వేంకటేశ్వర ఘనపాఠీ, వేదపండితులు దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, విజయవాడ వారి దంపతులు , 2. శంకరమంచి శివ ప్రసాద్ , సీనియర్ ముఖ్య అర్చకులు, దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, విజయవాడ 3. ఆహితాగ్ని గుంటూరు రామచంద్ర సోమయాజులు దంపతులు వీరు కృష్ణలంక వేద పండితులు వీరికి అమ్మవారి చిత్రపటం, ప్రసాదములు, అమ్మవారి వస్త్ర ప్రసాదములు, నగదు బహుమతి ఇచ్చి ఘనంగా సన్మానించి తదుపరి గురువులు ఆశీస్సులను భక్తులు పొందారు.

# ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలి

- ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు



**విజయవాడ పశ్చిమ, జూలై 10 (మనం న్యూస్):** గురుపౌర్ణమి ప్రత్యేక ప్రార్థనల్లో భాగస్వామిని కావడం చాలా సంతోషంగా ఉందని విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. గురువారం ఉదయం నుండి సెంట్రల్ నియోజకవర్గం లోని పలు డివిజన్ లలో గురు పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన అన్నదానాలు, ప్రత్యేక పూజ కార్యక్రమాలలో ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పాల్గొని అన్నదానం చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గురువు లేకుండా జీవితం అసంపూర్ణం అన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తారు, గురువు ఆ జన్మకు అర్థం చూపిస్తారన్నారు. అందుకే గురు బ్రహ్మ, గురు విష్ణు, గురు దేవో మహేశ్వరః, గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః అంటారు అని తెలియజేశారు. అజ్ఞానం అనే చీకటిని తొలగించే గురువులకు నమస్కరిస్తూ ప్రజలు అందరికి గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసి, ఇంత మంచి రోజు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేయడం చాలా సంతోషంగా ఉందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

# పెరికీడులో ఘనంగా జరిగిన గంగానమ్మ తల్లి కి సారె సమర్పణ



**హనుమాన్ జంక్షన్, జూలై 10(మనంన్యూస్):** బాపులపాడు మండలం పెరికీడు గ్రామంలోని గ్రామదేవత గంగానమ్మ తల్లికి గురువారం సారె మహోత్సవం వైభవంగా నిర్వహించారు. మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని పూజాకార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు శివాలయం నుండి ఊరేగింపు గా పసుపు, కుంకుమ, గాజులు, పువ్వులు, వస్త్రాలు, పళ్ళు , స్వీట్స్ ఇతర సుమంగళ ద్రవ్యాలతో మేళ తాళాలతో వేద మంత్రాలు నడుమ మంగళ వాయిద్యాలతో గ్రామంలో తిరిగి గ్రామదేవత గుడికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో పుట్టి కోటేశ్వరరావు దంపతులు, నక్కా బాబు, పుట్టి రాంబాబు, నండూరి సత్య వేంకటేశ్వర శర్మ, పుట్టి వీరాజు అర్చకులు పాల్గొన్నారు. గ్రామంలోని ప్రజలు పిల్లా పాపలతో సంతోషంగా ఉండాలని ఆకాన్షతో అమ్మవారికి సారె సమర్పిస్తున్నట్లు భక్తులు తెలిపారు.

# చదువును మించిన ఆస్తి లేదు

- **ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు**



**గన్నవరం, జూలై 10 (మనం న్యూస్):** సమాజంలో విద్య యొక్క ప్రాధాన్యతను గుర్తించి తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చి దిద్దాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. గన్నవరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం ఉదయం జరిగిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశానికి యార్లగడ్డ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ గతంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు వారసత్వంగా ఎక్కువ మొత్తంలో ఆస్తినిచ్చేవారని ప్రస్తుత పరిస్థితుల్లో ఆస్తికన్నా విద్యే గొప్పదని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం పిల్లలకు ఎంత ఆస్తి ఇచ్చామన్నది ముఖ్యం కాదని ఉన్నత చదువులు చదివించి వారిని జీవితంలో స్థిరపడేలా చేయటమే ముఖ్యమని పేర్కొన్నారు. డబ్బు ఆస్తులు శాశ్వతం కాదని విద్యే శాశ్వతమని ఆయన తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఆస్తిపాస్తులు అన్ని ఒకరోజులో కనుమరుగయ్యే ప్రమాదం ఉందని కానీ ఉన్నత విద్యను అభ్యసించడం వలన అది జీవితాంతం తోడు గా ఉండటంతోపాటు జీవితంలో స్థిరపడేలా చేస్తుందన్నారు. చదువుకునే టైంలో విద్యార్థులు ఆటపాటలతో ఎంజాయ్ చేస్తే జీవితాంతం కష్టపడాల్సి ఉంటుందని, ఈ వయసులో బుద్ధిగా చదువుకుంటే మంచి ఉద్యోగాలు సాధించి జీవితాంతం సుఖంగా బతుకు వచ్చున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపుతో 20 ఏళ్ల క్రితమే ఐటీ రంగాన్ని విస్తరించడంతో నేడు ఎంతోమంది ఐటీ రంగంలో ఉన్నత స్థానాల్లో ఉన్నారని గుర్తు చేశారు. విద్యారంగానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు యార్లగడ్డ వివరించారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే తల్లికి వందనం పథకం అమలు చేయడంతో పాటు స్కూలు విద్యార్థులకు పుస్తకాలు బ్యాగులు ఉచితంగా అందించినట్లు చెప్పారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తు ఎరిగి విద్యార్థులు అందరూ చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలు చేరుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు ఆకాంక్షించారు. అనంతరం నిడమానూరు గ్రామంలోని నారాయణ జూనియర్ కళాశాలలో పేరెంట్ టీచర్ సమావేశానికి హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం మండల అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డపాటి రవి, వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, ఎంపీటీసీ సభ్యులు పడమట రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి తండ్రుల పర్యవేక్షణ కూడా తమ పిల్లలపైన ఉండాలి

- **ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు**




**విజయవాడ సెంట్రల్, జూలై 10 (మనం న్యూస్)** పర్యావరణ పరిరక్షణకు సంకేతంగా మొక్కలు నాటుతూ పాఠశాల ప్రాంగణాన్ని హరితంగా తీర్చిదిద్దాలని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. గురువారం ఉదయం సెంట్రల్ నియోజకవర్గం లోని 59వ డివిజన్ ఎంకె. బేగ్ నగరపాలక సంస్థ పాఠశాల, 62వ డివిజన్ పుచ్చలపల్లి సుందరయ్య నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల,64వ డివిజన్ కండ్రిక ఉన్నత పాఠశాల తదితర పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తల్లితండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం (మెగా పిటిఎం 2.0) మీటింగ్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వర రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల తల్లి దండ్రులతో మాట్లాడుతూ గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో నియోజకవర్గం లోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలోనూ మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రభుత్వ పాఠశాలలలో మెరుగైన విద్య అందించాలనేదే ప్రభుత్వ లక్ష్యం అని, మెరుగైన విద్య ఆందించేందుకు ఉపాధ్యాయుల కృషితో పాటుగా విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం, సూచనలను ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన బోధనకు, సౌకర్యాల కల్పనకు విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశాలు ఉపయోగపడతాయన్నారు. నిర్బంధ విద్య ప్రభుత్వ పాఠశాలలో ఉండదని, ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్న భోజన పథకం నాణ్యంగా ఉండేలా పెడుతున్నామని, విద్యార్థులు ఎవరైనా ఇంటి వద్ద నుంచి భోజనం తెచ్చుకుని తింటామంటే అవకాశం కల్పిస్తామని, పాఠశాలలో కొన్ని సమస్యలను సమావేశాలలో తల్లిదండ్రులు చెప్పారని అయ సమస్యల పరిష్కారానికి తక్షణం చర్యలు చేపడతామని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ:- ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలగా తీర్చిదిద్దేందుకు, పేద కుటుంబాలలోని పిల్లలకు సైతం అత్యంత నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వర రావు సారథ్యంలో నియోజకవర్గంలోని అన్ని పాఠశాలలకు మహర్దశ లభిస్తుందని, మెరుగైన విద్య విద్యార్థులకు అందుతుందన్నారు. ఈ కార్యక్రమాలలో కార్పొరేటర్లు, డివిజన్ నాయకులు కార్యకర్తలు స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

# విజయవాడ పశ్చిమ లో ఘనంగా మెగా పేరెంట్ టీచర్ మీట్

- **కూటమి నేతలతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్.**





**విజయవాడ పశ్చిమ, జూలై 10 (మనం న్యూస్)** ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా పేరెంట్- టీచర్ మీట్ కు విశేష స్పందన లభించింది. పశ్చిమ నియోజకవర్గంలోని గాంధీజీ మున్సిపల్ హైస్కూల్, మౌలానా ఆజాద్ ఉర్దూ మున్సిపల్ హై స్కూల్, విద్యాధరపురం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్ టీచర్ మీట్ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, కార్పొరేటర్లు , ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి పాల్గొన్నారు. వన్ టౌన్ లోని గాంధీజీ మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కే మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు కే మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలనే లక్ష్యంతో పేరెంట్స్ ను భాగస్వాములు చేస్తూ కూటమి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. గాంధీజీ మున్సిపల్ హైస్కూల్లో మౌలిక వసతులు , విద్యా ప్రమాణాలను మెరుగుపరుస్తున్నామని విద్యార్థుల శాతం కూడా పెరిగిందన్నారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి సుజనా ఫౌండేషన్ ద్వారా పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారని తెలిపారు. ప్రైవేట్ కి దీటుగా కార్పొరేట్ స్థాయి విద్యను ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా అందిస్తున్నామని తల్లిదండ్రులందరూ గమనించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్చే దిశగా అడుగులు వేయాలన్నారు. పాతబస్తీలోని మౌలానా ఆజాద్ ఉర్దూ మున్సిపల్ హై స్కూల్ లో మెగా పేరెంట్ టీచర్ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ , కార్పొరేటర్ మహాదేవు అప్పాజీరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ హఫీజ్ షేక్ అహ్మద్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే సుజనా చౌదరి, తమ సుజనా ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న సహాయ సహకారాలువెలకట్టలేని అన్నారు . సుజనా విద్యన్నాపూర్ణ పథకం ద్వారా విద్యార్థులకు ఉచితంగా మధ్యాహ్న భోజనం అందిస్తున్నారని తెలిపారు. ఇంటర్ ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. విద్యార్థిని విద్యార్థులు , తల్లిదండ్రులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు..

# ప్రజా సమస్యలపై దృష్టి సారించండి



**బంటుమిల్లి, జూలై 10 (మనం న్యూస్)** సాగునీటి కోసం రైతులు ఎదురు చూపులతో కళ్లు కాయలు కాస్తున్నాయని గుడివాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గుడివాడ రాజా అన్నారు. నారుమళ్లు ఎండిపోతుంటే రైతు కంట కన్నీరు పట్టించుకోని అధికార పార్టీ ఎమ్మెల్యే, కూటమి ప్రభుత్వ నాయకులు ఏంచేస్తున్నారంటూ ప్రశ్నించారు. బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల రైతులు సాగునీటి పైనే ఆధారపడి పంటలు పండిస్తారని అన్నారు. సాగు నీటి కోసం స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోకుండా పార్టీ ప్రచారాల వైపు మక్కువ చూపుతున్నారని విమర్శించారు. ఈ విధానాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఇటువంటి రైతు సమస్యలపై స్పందించకపోతే పోరాటం సాగిస్తామని హెచ్చరించారు. రైతులు గురించి పట్టించుకోకుండా అక్రమ భూధందాన్ని ,అక్రమ మైనింగ్ వ్యాపారాలని చేసుకుంటూ కోట్లాది రూపాయలు సంపాదించుకుంటున్నారని అన్నారు. గడిచిన సంవత్సరంలో అక్రమం మైనింగ్ వ్యాపారాల్లో అక్రమ చెరువు తవ్వకాల్లో పెడన నియోజకవర్గం రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు.విచ్చలవిడిగా మండలంలోని ఆర్తమూరు, రామవరపు మోడీ , పెద్దతుమ్మిడి, పెందూరు గ్రామాల్లో నిత్యం వందలాది ట్రాక్టర్లు ఇసుకను మైనింగ్ వ్యాపారం చేస్తుంటే అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. భూదందా విషయానికి వస్తే ఎమ్మెల్యే పిఏ స్థానికంగా పంచాయతీ కార్యాలయం సమీపంలో మూడు సెంట్లు ఆక్రమించుకుని అమ్మకాలు జరుగుతున్నాడన్నారు. దీని ధర 15 నుంచి 20 లక్షలు అని విమర్శలు వినిపిస్తున్నాయన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే పని మానుకొని, రైతు సమస్యలపై, సాగునీటి సమస్యలపై ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని ఎమ్మెల్యేను కోరారు. లేదంటే ఉద్యమం మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ నియోజకవర్గ ఇన్చార్జ్ గుడివాడ రాజా, కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు పడమట సాగర్, సోషల్ మీడియా సన్నపాల రమేష్ హరికృష్ణ పాల్గొన్నారు.

# దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిల్ పంపిణీ చేసిన మంత్రి



**మచిలీపట్నం, జూలై 10,(మనం న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో దివ్యాంగుల సంక్షేమ శాఖ కృష్ణాజిల్లా అభ్యర్థన మేరకు భారత ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ తరుపున 30 మంది వికలాంగులకు బ్యాటరీ సైకిళ్లను రాష్ట్ర గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పంపిణీ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాయని, ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు పెన్షన్ పెంపుదల చేసి అనేకమందికి ఆర్థికంగా ప్రభుత్వం సహకరిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్, మాజీ వైస్ చైర్మన్ కాశీ విశ్వనాథం, టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.